షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 9 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 9 january 2025 PAGES : 8 PRICE : 5/-

# అండగా ఉంటాం



- నా ప్రేమాభిమానాలు చూపించే సమయం వచ్చింది
- ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది..
- టెక్నాలజీకి ప్రధాన కేంద్రం కానున్న ఏపీ
- రాష్ట్ర అభివృద్ధికి భుజం భుజం కలిసి నడుస్తాం
- రూ. 2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- విశాఖలో సభలో ప్రధాని మోదీ
- రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం
- **2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు**
- **2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం.**

**విశాఖపట్నం**

మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి భుజం భుజం కలిపి నడుస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ రోజు తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయి. ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర - మిగతా3లో



## రాసి పెట్టుకోండి...
## ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే

- విశాఖలో ప్రధాని మోదీ సభ
- రాష్ట్రానికి ఇవాళ చరిత్రలో మిగిలిపోయే రోజన్న సీఎం చంద్రబాబు
- ఇలాంటి శుభదినం తన జీవితంలో, రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిదని వెల్లడి

**విశాఖ**

విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న రోడ్ షో అదిరిపోయిందని, బ్రహ్మాండంగా జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో మిగిలిపోయే రోజు అని - మిగతా3లో

## కనిష్టానికి వృద్ధిరేటు

- గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది
- కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో ముందంజలోనే ఉంది.
- మందగమనం, ఆర్థిక కార్యకలాపాల గురించి హైలైట్ చేస్తుంది
- భారత ఆర్థిక వ్యవస్థ నాలుగేళ్లలో అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచన
- మొదటి ముందస్తు అంచనాల ప్రకారం నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ విడుదల



## రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాద భీమా

- రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం... కేంద్రం కొత్త పథకం
- మార్చి నెలలో దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్న స్కీమ్
- రోడ్డు ప్రమాదం జరిగిన ఏడు రోజుల వరకు వైద్యం
- వెల్లడించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



## ఇప్పటి దాకా ఒక లెక్క..
# ఇప్పటి నుంచి మరో లెక్కా

- కార్యకర్తల సమావేశంలో వైఎస్ జగన్ వ్యాఖ్య
- జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- మండల స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతం కావాలని పిలుపు

**అమరావతి**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జరిగింది ఒక లెక్కా ..ఇకపై జరిగేది మరో లెక్కా అంటూ కార్యకర్తల్లో ధైర్యం నింపారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటన చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి వారంలో మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిది చేసి, - మిగతా3లో







ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్
## పరీక్షలు ఉండవు

- ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం
- ఇంటర్ పరీక్షల నిర్వహణలో సంస్కరణలు తీసుకొచ్చిన ఏపీ ప్రభుత్వం
- ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలను మాత్రమే బోర్డు నిర్వహిస్తుందని వెల్లడి
- సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామన్న ప్రభుత్వం

## స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని అనుమతి ఇచ్చారు



- ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నది
- ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచింది
- ఇస్రో చాలా గొప్ప సంస్థ
- గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారు
- ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నది




## హెచ్ఎంపీవీ వైరస్

- రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టుల స్క్రీనింగ్..!
- కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం
- దేశంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ
- హెచ్ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి.

# అండగా ఉంటాం..

-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై–బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం అని ప్రధాని వివరించారు.



**అండగా ఉంటాం..**

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు.

**2030 నాటికి..**

ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ.

**చిరకాల వాంఛ నెరవేరుతుంది: ప్రధాని**

'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై–బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి.' అని ప్రధాని మోదీ అన్నారు.

**రేపు ప్రధాని పర్యటన..**

ప్రధాని తర్వాత పర్యటనలో రెండో రోజు జనవరి 9న ఉదయం 10 గంటలకు భువనేశ్వర్‌లో 18వ ప్రవాసీ భారతీయ దివస్ (సదస్సును ప్రారంభించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, సుస్థిర భవిష్యత్తును ప్రోత్సహించే ప్రయత్నానికి మరో ముఖ్యమైన ముందడుగు వేయనున్నారు. ప్రవాసీ భారతీయ దివస్ అనేది భారత ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ ఈవెంట్. ఇది విదేశీయులు, భారతీయులతో కనెక్ట్ అవ్వడానికి, ఒకరితో ఒకరు పరస్పరం సంభాషించడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. ఒడిశా ప్రభుత్వ భాగస్వామ్యంతో 18వ ప్రవాసీ భారతీయ దివస్ కాన్ఫరెన్స్ భువనేశ్వర్‌లో జనవరి 8 నుంచి 10, 2025 వరకు జరుగుతోంది. ఈ ప్రవాసీ భారతీయ దివస్ కాన్ఫరెన్స్ థీమ్ "అభివృద్ధి చెందిన భారతదేశానికి విదేశీ భారతీయుల సహకారం". %ూదీణ% కాన్ఫరెన్స్‌కు హాజరయ్యేందుకు 50కి పైగా వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ఎన్‌ఆర్‌ఐలు హాజరవుతున్నారు.

# రాసి పెట్టుకోండి...
# ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే

-మొదటిపేజీ తరువాయి

అభివర్ణించారు. ప్రధాని చేతుల మీదుగా రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం అని వెల్లడించారు. ఇలాంటి శుభదినం నా జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో అండగా ఉన్న ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు.

"చిరకాల వాంఛ అయిన విశాఖ రైల్వే జోన్ కు గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి ఆశీస్సులతో విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కోసం రూ.1877 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. కృష్ణపట్నం వద్ద క్రిష్ సిటీ కోసం రూ.2,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం.

రూ.6,177 కోట్లతో ఏడు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. మూడు రైల్వే ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. ఏడు జాతీయ రహదారులకు ప్రారంభోత్సవం చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చి ఏడు నెలలే అయింది. ఎన్నికలయ్యాక మోదీ మొదటిసారిగా రాష్ట్రానికి వచ్చారు. రావడంతోనే రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారంటే... ఆంధ్ర రాష్ట్రమంతా వినిపించేలా గట్టిగా చప్పట్లు కొట్టి ఆయనను అభినందించాలి. అనునిత్యం అండగా నిలుస్తూ, అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న వ్యక్తి నరేంద్ర మోదీ. మోదీ అభిమానం ఉత్తరాదికే పరిమితం అని కొందరు మాట్లాడుతున్నారు... కానీ దేశం, ప్రపంచం మొత్తం మెచ్చే నాయకుడు ప్రధాని మోదీ. మొన్నటి ఎన్నికల్లో మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్, నేను కలిశాం. నేను నాలుగున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. కానీ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కూడా ఇంత భారీ స్థాయిలో గెలవలేదు. 93 శాతం స్ట్రయిక్ రేట్, 57 శాతం ఓట్లేశారు, 175కి 164 సీట్లు గెలిచాం. 25కి 21 పార్లమెంటు సీట్లు గెలిచాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఏపీలో ఈ కాంబినేషన్ ఉంటుంది... దేశ రాజకీయాల్లో మోదీనే ప్రధానిగా ఉంటారు.

ఇటీవల హర్యానాలో, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి... ఈ రెండు చోట్ల ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధించింది. రేపు ఢిల్లీ ఎన్నికలు వస్తున్నాయి.... రాసిపెట్టుకోండి.... ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీయే. దానికి కారణం నరేంద్ర మోదీ. దేశం కోసం పనిచేస్తే ప్రజలందరూ వెంట నిలుస్తారు. ఇందుకు ఇవాల్టి సభలో మోదీ మోదీ నినాదాలే అందుకు నిదర్శనం.

సంస్కరణలు, సుపరిపాలనతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకువెళుతున్నారు. పీఎం కిసాన్ కింద రైతులకు ఏడాది రూ.6 వేలు ఇస్తున్నారు. కొవిడ్ సమయంలో ప్రారంభించిన రూ.5 కేజీల బియ్యం పథకాన్ని ఇవాళ కూడా కొనసాగిస్తున్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, గతి శక్తి వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఇళ్లు లేని కోట్లాది పేదలకు ఇళ్లు కట్టించారు.



జనవరి 1న ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నేను రైతులతోనే ఉంటాను అని చెప్పిన వ్యక్తి నరేంద్ర మోదీ. నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా పీఎం ఫసల్ బీమా పథకం అమలు చేస్తున్నారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగించాలని క్యాబినెట్ లో నిర్ణయించారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలు తీసుకువచ్చారు. ఎవరి ఇంటిపై వారే సౌర శక్తిని ఉపయోగించుకుని కరెంటు తయారుచేసుకునే పథకాలు ఇవి. భవిష్యత్తులో కరెంటు చార్జీల భారం లేకుండా పేదలకు అండగా నిలిచే పథకాలు తీసుకువచ్చారు. ఇవన్నీ ఏడు నెలల్లో చేయగలిగారు. వారి విధానం... సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్... ఇదే నినాదంతో ముందుకు వెళుతున్నారు.

2014లో భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉంటే, ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. 2029కి మూడో స్థానంలోకి వచ్చే భారతదేశం... 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుంది. ఇది వేరేవాళ్లకు సాధ్యం కాదు... ఒక్క నరేంద్ర మోదీకే సాధ్యం. మన రాష్ట్రానికి వస్తే... విభజన జరిగినప్పుడు న్యాయం జరగలేదని చెప్పి, న్యాయం చేయాలని చర్యలు తీసుకున్న వ్యక్తి మోదీ. పోలవరం పూర్తి కావాలంటే తెలంగాణలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాలని చెప్పి, ఆ ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు పెట్టిన వ్యక్తి మోదీ.

2014–19లో ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ వర్సిటీ, సెంట్రల్ వర్సిటీ... ఇవన్నీ నరేంద్ర మోదీ నాయకత్వంలోనే వచ్చాయి. ఏపీలో అనేక పథకాలు తీసుకువచ్చాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఇంటర్వ్యూలకు పిలుస్తాం. ఇవన్నీ కాకుండా సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తి చేసే బాధ్యత ఎన్డీయే సర్కారు తీసుకుంటుంది. సమస్యలు ఉన్నాయి, కష్టాలు ఉన్నాయి... అన్నింటినీ అధిగమిస్తాం. అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కూడా సుపరిపాలనతో ముందుకు తీసుకెళతాం.

## ఇప్పటి దాకా ఒక లెక్క..
## ఇప్పటి నుంచి మరో లెక్కా

-మొదటిపేజీ తరువాయి

ప్రతీ రోజు రెండు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలను కలుసుకుంటానని స్పష్టం చేశారు. మండల స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే ప్రజావ్యతిరేకతను మూట గట్టుకుందని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. రాజకీయాల్లో ఉండే నాయకులకు విశ్వసనీయత, వ్యక్తిత్వం ఉండాలని అలాంటి వారికే విలువ ఉంటుందని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామో క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ నెలలో ప్రజలకు నేరుగా బటన్ ద్వారా నిధులు విడుదల చేసి ఆదుకున్నామని వెల్లడించారు.

## ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవు...

ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఏపీ ప్రభుత్వం సంస్కరణలను తీసుకొచ్చింది. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవని వెల్లడించింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపట్టినట్టు వెల్లడించారు. సైన్స్, ఆర్ట్స్, లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామని కృతికా శుక్లా తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం (2025–26) నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను పెడుతున్నామని... దీనివల్ల నీట్, జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సులభతరం అవుతుందని చెప్పారు. సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామని అన్నారు. సంస్కరణల్లో భాగంగానే ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షలను తొలగించామని తెలిపారు. తొలి సంవత్సరం పరీక్షలను ఆయా కాలేజీలే అంతర్గతంగా నిర్వహిస్తాయని... ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రం ఇంటర్ బోర్డు నిర్వహిస్తుందని చెప్పారు. సంస్కరణలపై ఈ నెల 26 లోగా సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు.

## ఆగని రేషన్ బియ్యం దందా

**విజయవాడ :** సీజ్ ద షిప్ డ్రామా ముగిసింది. రేషన్ బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక కాకినాడ పోర్టు విడిచిపోయింది. రేషన్ బియ్యం అక్రమాలు మాత్రం ఆగలేదు. కొద్ది నెలల క్రితం చోటు చేసుకున్న హంగామాతో రేషన్ బియ్యం ధర మాత్రం కిలోకు రెండు రుపాయలు పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేస్తామంటూ చేసిన హంగామా ప్రకటనలకే పరిమితం అయ్యింది. ఊరురా రేషన్ బియ్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పోర్టుల్లో తనిఖీలు, మిల్లుల్లో సోదాలతో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డు కట్ట పడుతుందని భావించినా అందుకు భిన్నంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఉంది. గతంలో దొంగచాటుగా సాగిన వ్యవహారం ఇప్పుడు బహిరంగంగానే సాగుతోంది. ఊరురా మొబైల్ డెలివరీ యూనిట్లలోనే బియ్యం కొనుగోళ్లు సాగుతున్నాయి. గతంలో సివిల్ సప్లైస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారనే భయం కాస్తో కూస్తో ఉండేది. ప్రస్తుతం ఆ భయం కూడా పోయింది.ఏపీలో మూడు నెలల క్రితం రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారాలపై జరిగిన హంగామాతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారానికి అడ్డుకట్ట పడుతుందని భావించారు. కాకినాడ పోర్టులో పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఎపిసోడ్‌తో ఈ దందాకు అడ్డుకట్ట పడినట్టే అనుకున్నారు. పవన్ కళ్యాణ్ స్వయంగా తనిఖీలు చేసిన స్టెల్లా నౌకకు సైతం కస్టమ్స్ క్లియరెన్స్ లభించడంతో సోమవారం బయల్దేరి వెళ్లిపోయింది.రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారాల సిండికేట్లు చేతులు మారినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రతి జిల్లాలో మండలాల వారీగా రేషన్ దుకాణాలను నడిపించే అక్రమ సిండికేట్లలో కొత్త ముఖాలు ప్రవేశించాయి. ఇప్పటి వరకు ఈ తరహా దందాలు నడిపిన వ్యక్తుల చేతుల్లోంచి కొత్త వ్యక్తులు వాటిని దక్కించుకున్నారు. ప్రతి మండలంలో ఉన్న రేషన్ దుకాణాలను అధికార పార్టీల నేతల అనుచరులు తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తినడానికి వినియోగించే సన్న రకాలు కాకపోవడంతో రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ లెక్కల ప్రకారం కోటి 55లక్షల కుటుంబాలు ఉంటే అందులో కోటి 48లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న కార్డులకు బియ్యం పంపిణీ కోసం ఏటా 30లక్షల టన్నుల బియ్యం అవసరం అవుతున్నాయి. వీటిలో 80శాతానికి పైగా పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ఒక్కో కిలో బియ్యం సేకరించి కార్డులకు అందించడానికి రూ.43.50ఖర్చు చేస్తుంటే ఆ బియ్యాన్ని రూ.10–12కు అమ్మేస్తున్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం హడావుడి మొదలయ్యాక ఆ ధర రూ.2మేరకు పెంచి కొనుగోలు చేస్తున్నారు.ప్రస్తుతం ఏపీలో కోటి 48లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవాయి. వీటిలో 92లక్షల కార్డులకు కేంద్ర ప్రభుత్వం నుంచి రేషన్ అందుతోంది. మరో 56లక్షల కార్డుల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. రేషన్ కార్డులకు అందించే బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5700కోట్లను వెచ్చిస్తోంది. కేంద్రం ఇచ్చే వాటాతో కలిపితే అది రూ.13వేల కోట్లకు చేరువలో ఉంటుంది. రేషన్ కార్డులతోనే ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట?, డిబిటి పథకాలను ముడిపెట్టడంతో ఏదో ఒక మార్గంలో రేషన్ కార్డును దక్కించుకుకుంటున్నారు.చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే బియ్యాన్ని 90శాతం మంది ఆహారంగా వినియోగించడం లేదు. ప్రభుత్వం బోనస్ కలిపి రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పేదలకు ఆహారంగా సరఫరా చేస్తోంది. ఇలా కిలోకు రూ.43.50 ఖర్చవుతోంది. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి 20కిలోల బియ్యం ప్రభుత్వం రైస్ కార్డుపై ఇస్తోంది. అంటే నెలకు ఒక్కో కుటుంబానికి రూ.870 ఖరీదైన బియ్యం అందుతోంది.అదే బియ్యాన్ని కార్డు దారుడు తీసుకోకుండా రేషన్ దుకాణాలు, మొబైల్ వాహనాలకే వదిలేస్తే కిలోకు రూ.10–12 కార్డుదారుడికి చెల్లిస్తున్నారు. కార్డులో నలుగురు సభ్యులు ఉంటే బియ్యంకు బదులుగా రూ.200 వారికి ఇస్తున్నారు.ఏడాదికి సగటున రూ.10,440 విలువైన బియ్యాన్ని రూ.2400కు అమ్మేసుకుంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి నెల 3,24, 797 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డులకు చెల్లిస్తున్నారు. ఇందులో బీపీఎల్ కార్డులు, ఏపిఎల్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన కార్డులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, మిడ్ డే మీల్స్, అన్నపూర్ణ స్కీమ్, అదనపు ఏపిఎల్ కార్డులు ఉన్నాయి. మొత్తం 3.24లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో 80శాతం పైగా తిరిగి బ్లాక్ మార్కెట్లకే వెళుతోంది. ఏడాదికి రూ.25లక్షల టన్నుల బియ్యం ఇలా పోర్టుల నుంచి తరలిపోతోంది. దీని ద్వారా నేతలు కళ్లు చెదిరేలా సంపాదిస్తున్నారు.రేషన్ కార్డు దారుల నుంచి రూ.10కు కొనుగోలు చేసే బియ్యాన్ని దళారులు రూ.16–18కు మండల, జిల్లా స్థాయి విక్రేతకు అందిస్తారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం మాఫియాను నియంత్రించే నాయకులు ఉన్నారు. రేషన్ వాహనాలు, దుకాణాల నుంచి బియ్యాన్ని నేరుగా వీరికి అందిస్తారు. ఒక్కో మండలంలో నెలకు సగటున 250–300 మెట్రిక్ టన్నుల బియ్యం బ్లాక్ మార్కెట్లకు తరలిపోతోంది. ప్రతి నెల రెండున్నర లక్షల కిలోల నుంచి 3లక్షల కిలోల బియ్యాన్ని రేషన్ మాఫియా సొమ్ము చేసుకుంటుంది.జిల్లా స్థాయి మాఫియా నుంచి మద్యం తయారీ దారులు, ఎగుమతి దారులకు చేరే సరికి దాని ధర గరిష్టంగా రూ.36–38కు చేరుతోంది. రేషన్ కార్డుదారుడికి రూ.10 దక్కితే అదే బియ్యం మీద దళారులు కిలోకు రూ.26–28వరకు సంపాదిస్తున్నారు. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలకు రేషన్ బియ్యం మిఠాయిలా మారింది.ప్రభుత్వం మారిన వెంటనే రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించింది. వాస్తవానికి రేషన్ దుకాణాలు, బియ్యం తరలింపు దందా మాత్రమే చేతులు మారింది.

## రేపటి నుంచి వైకుంఠ ద్వారా దర్శనాలు
## 10 రోజుల పాటు అవకాశం, భారీ ఏర్పాట్లు చేసిన టీటీడీ

**తిరుమల :** జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. పది రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు పేర్కొన్నారుసామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడమే తమ అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ ఈవో జె శ్యామలరావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అడిషనల్ ఈవోతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 09.01.25 గురువారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# మరోసారి కస్టడీకి విజయ్ పాల్




## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆధ్వర్యంలో విచారణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

మాజీ ఎంపీ, ప్రస్తుత శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడు, విశ్రాంత ఏఎస్పీ విజయ్ పాల్ నీ పోలీసులు మరోసారి కస్టడీకి తీసుకున్నారు. విజయ్‌పాల్‌ని మరోసారి కస్టడీకి అప్పగిస్తూ గుంటూరు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జి స్రవంతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన విజయ్ పాల్ ప్రస్తుతం (తరువాయి 4లో...)

# అంగట్లో పొదిలి ఏఎంసి ఛైర్మన్ సీటు

- ఛైర్మన్ పీఠం కోసం అధికారపార్టీలో బహిర్గతమైన కుమ్ములాట
- ఒక్కొక్కరుగా సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు
- నాదంటే నాది ఛైర్మన్ సీటు అంటు సోషల్ మీడియాలో హల్‌చల్
- హాట్ టాపిక్‌గా మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి
- వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్యే మాటకు కట్టుబడ్డ నేతలు
- నేడు టీడీపీలో ఆ పరిస్థితి కరువు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 8)

పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి హాట్ టాపిక్‌గా మారింది. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తర్వాత ప్రోటోకాల్ కలిగిన ప్రాధాన్యత కలిగిన పోస్ట్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్. దీంతో ఛైర్మన్ పోస్టుకు పలువురు పోటీ పడుతున్నారు. గత 15 ఏళ్లుగా మార్కాపురం నియోజకవర్గంలో టిడిపికి అధికారం లేకుండా పోయింది. ప్రస్తుతం మార్కాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి గెలుపొందారు. దీంతో నామినేటెడ్ పదవుల పైన కొందరు ఆశతో ఎదురుచూస్తున్నారు. వాస్తవానికి రాష్ట్రస్థాయి కార్పోరేషన్ ఛైర్మన్‌ల పదువులు భర్తీ చేయడంలో మార్కెట్ యార్డు కమిటిల ఎంపిక కొంత జాప్యం జరిగింది. టిడిపి కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన నాయకులకు, పార్టీలు మారకుండా ఆ పార్టీని నమ్ముకొని పని చేసిన నాయకులకు మార్కెట్ ఛైర్మన్ ఇస్తే బాగుంటుందని కొందరు సీనియర్ నాయకులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.

### ఛైర్మన్ గిరికి పదుల సంఖ్యలో పోటీ.

కానీ అందుకు భిన్నంగా ఛైర్మన్ గిరి కోసం ఎవరి దగ్గర డబ్బులు అధికంగా ఉంటే వారికి కేటాయించే విధంగా ఆలోచనలు జరుగుతున్నాయనేది కొందరు నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వేలంపాటలో పాడినట్లు నామినేటెడ్ పదవులకు వేలంపాట నిర్వహించే విధంగానే డబ్బులు ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తారని, అందుచేత అవసరమైతే ఖర్చు పెట్టుకొని అయినా ఛైర్మన్ పదవి పొందాల్సిందే అంటూ కొందరు నేతలు ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటున్నారు. పార్టీ ముఖం కూడా చూడని నాయకులు, ఎన్నికల సమయంలో చేరిన మరికొందరు, పట్టుమని పది ఓట్లు కూడా లేని మరికొందరు తమకు ఛైర్మన్ పదవి కావాలని సోషల్ మీడియా వేదికగా తమకున్న ఆశను వ్యక్త పరుస్తున్నారు. ఏకంగా ఛైర్మన్ పదవి తమకు వచ్చినట్లేనంటూ గ్లోబల్ ప్రచారం నిర్వహిస్తున్నారు.

### పార్టీ కోసం పని చేసిన వారినే

పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు, నాయకులకు సముచిత స్థానం ఉంటుందని సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలల అనంతరం నామినేటెడ్ పదవుల్లో కుమ్ములాట జరుగుతుంది. వర్గ భేదాలు ఏర్పడ్డాయి. ఈ పాటికే కొందరికి నామినేట్ పదవులు ఉన్నప్పటికీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు ప్రధాన డిమాండ్ ఉంది. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో రిజర్వేషన్లు ఖరారు కాకముందే మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి పై ఆశ పెట్టుకున్న వారి సంఖ్య పదుల సంఖ్యలో పెరిగి పోతుంది. మార్కెట్ ఛైర్మన్ ఓసీ లేదా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికే రిజర్వేషన్ ఖాయం అవుతుందని పొదిలి పట్టణంలో చర్చ జరుగుతుంది. ఇది ఇలా ఉండగా మరో పక్క మార్కెట్ ఛైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలని మరికొందరు ఎమ్మెల్యే పై ఒత్తిడి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మార్కెట్ ఛైర్మన్ పదవికి పొదిలి ప్రాంతానికి చెందిన 15 మంది దాకా పోటీ పడతున్నట్లు తెలుస్తుంది. టిడిపిని బలోపేతం చేయడంతో పాటు జరిగిన ఎన్నికల్లో టిడిపిని గెలిపించేదుకు, అధిక మెజార్టీ తెచ్చేందుకు కృషి చేసిన వ్యక్తికే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆశీస్సులు ఉండనున్నట్లు తెలుస్తోంది. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తు పెట్టుకుంటుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బహిరంగంగానే చెబుతున్నారు. వాస్తవానికి జిల్లాలో రిజర్వేషన్లు ఖరారు కాలేదు...

### ఛైర్మన్ పదవి ఎవరికి వరించునో

పొదిలి మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి ఎవరికి వరించునో అన్న ఆలోచనలు ప్రతి ఒక్కరిలో ఉన్నాయి. అయితే పార్టీ గెలుపు కోసం పైసా ఖర్చు పెట్టని గల్లి నాయకుడు కూడా ఆ పదవిని ఆశీస్తుండడంతో పలువురు హేళన చేస్తున్నారు. పొదిలి మార్కెట్ యార్డు పరిధిలో ప్రభుత్వానికి ఆదాయం కూడా బాగుంటుంది. రైతాంగ అవసరాలు కూడా తీర్చవచ్చు. ఛైర్మన్ పదకిని మంచి హోదా ఉంటుంది. వీటిని పరిగణలోకి తీసుకొని ఖద్దరు చొక్కా వేసుకున్న ప్రతి ఒక్కరూ ఛైర్మన్ పదవి తనకు కావాలంటే తనకు కావాలంటూ బారులు తీస్తున్నారు. దీంతో పొదిలి ప్రాంతంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ పై తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో పొదిలి మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ అవుతుందో, ఛైర్మన్ పీఠంపై కూర్చునేది ఎవరో మొత్తం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల్లోనే ఉందని పార్టీలోని సీనియర్ నాయకులు చెబుతున్నారు. ఈ క్రమంలో జరుగనున్న పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ గిరి పదవికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎవరిని ఎంపిక చేస్తారో వేచి చూడాల్సిందే.

### వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే మాటకు విలువిచ్చిన నేతలు

గత వైసీపీ ప్రభుత్వంలో పొదిలి వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గిరి కోసం ఒకరిద్దరు మాత్రమే పోటీ పడ్డారు. అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాటను జవదాటకుండా ఛైర్మన్ గిరిని జి శ్రీనివాసులుకు కట్టబెట్టారు. అయినా ఆ సమయంలో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారు చాలా మంది ఉన్నప్పటికీ వారెవ్వరూ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాటను కాదని ఒక్కరు కూడా పోటీలో ఉన్నట్లు బహిర్గతంగా ప్రచారం చేసుకోలేదు. కానీ టీడీపీ నేతలు మాత్రం ఛైర్మన్ గిరి నాదంటే నాది అంటూ రోడ్డెక్కారు.

# ఆరేళ్లలోపు కల్గిన 605 మంది పిల్లలకు ఆధార్ కార్డు మంజూరు

## చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం
## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

ఆరేళ్లలోపు కల్గిన 605 మంది పిల్లలకు ఆధార్ కార్డు మంజూరు చేసేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం ఒంగోలులోని ఇస్లాంపేటలో ఏర్పాటు చేసిన బాల ఆధార్ నమోదు శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఆధార్ కార్డు కోసం పిల్లల వివరాలను నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ బర్త్ సర్టిఫికెట్ ఉన్న పిల్లలందరికీ తక్షణమే ఆధార్ కార్డు కోసం వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. బర్త్ సర్టిఫికెట్ లేని వారికి తొలుత బర్త్ సర్టిఫికెట్ అధికారులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలల ఆధార్ నమోదు కోసం ప్రతి (తరువాయి 4లో...)

# నియంత్రణలో పోలీసుశాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ముఖ్యం

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు రూపొందించిన మత్తు పై యుద్ధం గీతం ఆవిష్కరించిన ఎస్పీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసు యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు డ్రగ్స్‌పై రూపొందించిన ప్రత్యేక గీతాన్ని బుధవారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడడం దురదృష్టకరమని, ఒక్కసారి డ్రగ్స్ సేవించడం మొదలు పెడితే వాటి నుంచి బయటపడడం అంత సులువు కాదని, డ్రగ్స్ వాడకం మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కొందరు మాదక ద్రవ్యాలకు బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. యువత చెడు అలవాట్లకు, మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని, ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను



సాధించాలని సూచించారు. ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరన్నారు. మాదక ద్రవ్యాలు వాడుట చట్ట రీత్యా నేరమని, ఎవరైనా సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా (తరువాయి 4లో...)

# ఆర్ఆర్ఆర్ కేసులో కొత్త మలుపు

- తెరమీదకు కామేపల్లి తులసి
- కస్టోడియల్ విచారణ సమయంలో తన పై భౌతిక దాడి చేశారని మాజీ ఎంపీ, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు గతంలో ఫిర్యాదు
- ఆర్ఆర్ఆర్ పెట్టిన కస్టోడియల్ టార్చర్ కేసులో ఒంగోలు ఎస్పీ ముందు విచారణకు వచ్చిన తులసి
- 100 మంది అనుచరులతో విచారణకు వచ్చిన తులసి
- జై టిడిపి, జై చంద్రబాబు, జై లోకేష్ అంటూ నినాదాలు
- ఒక్కసారిగా అంతమంది రావడంతో కంగుతిన్న పోలీసులు
- లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన అనుచరులు అడ్డుకున్న పోలీసులు
- పోలీసులకు, తులసి అనుచరులకు కొంతసేపు తోపులాట
- కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ఇతరులను లోపలికి అనుమతించని పోలీసులు
- మీ అంతు చూస్తామంటూ పోలీసుల పై ఫైర్ అయిన తులసి అనుచరులు
- విస్తుపోతున్న ప్రజలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

ప్రస్తుత ఏపీ డిప్యూటీ స్పీకర్, గత వైసిపి హయంలో పార్లమెంటు సభ్యుడిగా ఉన్న రఘురామకృష్ణమరాజు వైసిపి పెద్దల తప్పులను ఎత్తిచూపుతున్నాడని అక్కస్సుతో ఆయనపై కక్ష కట్టారు. అక్రమ కేసులు బనాయించి, కస్టోడియంలో సొంత పార్టీ ఎంపీ అని కూడా చూడకుండా పోలీసులతో శారీరకంగా హింసించారు.

### ఎవరీ తులసి..?

అంతేగాక గుడివాడ ఎమ్మెల్యే, అప్పటి మంత్రి కొడాలి నాని ముఖ్య అనుచరుడైన కామేపల్లి తులసిబాబును నిబంధనలకు విరుద్ధంగా కస్టోడియల్ విచారణలో ఉన్న రఘురామకృష్ణంరాజు వద్దకు పంపి, గుండెల పై తన్నించి, పైశాచిక ఆనందం పొందారు. ప్రభుత్వం మారి ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం, న్యాయస్థానాల్లోనూ రఘురామ పోరాటానికి మద్దతు లభించడంతో అప్పట్లో రఘురామకృష్ణంరాజును హింసించిన ఒక్కొక్కరి పై విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో రఘురామకృష్ణం రాజును కస్టోడియల్ విచారణలో శారీరకంగా హింసించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్టూరు మండలానికి చెందిన కామేపల్లి తులసి బాబును ప్రకాశం జిల్లా ఎస్పీ నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచారు. ఈ నెల 3వ తేదీనే విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, తులసి బాబు హాజరు కాలేదు.



4

# ఆర్ఆర్ఆర్ కేసులో కొత్త మలుపు








అయితే బుధవారం తులసి బాబు తన మంది, మార్బలంతో ఎస్పీ ఆఫీసుకు వచ్చి ఎస్పీ దామోదర్ ఎదుట విచారణకు హాజరయ్యారు. మాజీ మంత్రి కొడాలి నానికి ముఖ్య అనుచరుడైన తులసిబాబు ప్రస్తుతం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంచన చేరాడు. ఈ కేసు నుండి కూటమి పెద్దల సహకారంతో ఎలాగైనా బయటపడాలని శత విధాల ప్రయత్నిస్తున్నాడు.

**ఏ కోణంలో విచారించారు..?**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారిగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఉన్నారు. ఇప్పటికే మాజీ సీఐడీ, ఏఎస్పీ విజయ్ పాల్ విచారణ అనంతరం రిమాండ్‌కి తరలించారు. ఈ కేసులో జీజీహెచ్ అప్పటి సూపరింటిండెంట్ డాక్టర్ ప్రభావతి, పలువురు టెక్నీషియన్‌ని విచారించారు సిట్ అధికారి. త్వరలో అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ కూడా విచారణకు హాజరు కానున్నట్లు తెలిసిన సమాచారం. బుధవారం విచారణకు తులసి వస్తే ఏ కోణంలో విచారణ చేస్తారు? అదుపులోకి తీసుకొంటారా...లేదా ? అనుమానాలు సామాన్య ప్రజల్లో తలెత్తాయి.

**ఎస్పీ ఆఫీసులోకి వెళ్తూ జై చంద్రబాబు, జై లోకేష్, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు..!**

ఇది ఇలా ఉంటే ప్రకాశం ఎస్పీ ఎదుట హాజరయ్యేందుకు కార్యాలయం లోపలికి వెళుతూ జై చంద్రబాబు, జై లోకేష్, జై పవన్ కళ్యాణ్ నినాదాలు చేస్తూ కామేపల్లి తులసి బాబు వెళ్లడం విశేషం. కొడాలి నానితో, వైసీపీ పెద్దలతో అంట కాగిన తులసి బాబు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్లేట్ ఫిరాయించి, కండువా మార్చుకున్నంత మాత్రాన రఘురామకృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్‌లో బయటపడతాడా అనేది ప్రశ్నగా మిగిలింది.


**కంగుతిన్న పోలీసులు**

సీఐటీ నోటీసులు నేపథ్యంలో సీఎంవో కార్యాలయాన్ని సంప్రదించారు తులసి. ఆర్ఆర్ఆర్ పెట్టిన కస్టోడియల్ టార్చర్ కేసులో ఒంగోలు ఎస్పీ ముందు విచారణకు వెళ్లారు కామేపల్లి తులసి. అయితే గుడివాడ నుండి విచారణకు హాజరు అవ్వడానికి తులసి తన అనుచరులతో వచ్చారు. సుమారు 20 నుండి 30 కార్లతో ర్యాలీగా వచ్చి 100 మంది అనుచరులతో విచారణకు వచ్చారు తులసి. ఒక్క సారిగా అంతమంది రావడంతో పోలీసులు కంగుతిన్నారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన అనుచరులను సైతం పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు, తులసి అనుచరులకు తోపులాట చోటు చేసుకుంది. కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ఇతరులను లోపలికి అనుమతించలేదు పోలీసులు. దీంతో మీ అంతు చూస్తామంటూ పోలీసుల పై తులసి అనుచరులు ఫైర్ అవ్వడం అక్కడ ఉన్నవారిని కంగుతినేలా చేసింది.

**చట్టం ముందు దోషులే..!**

ఇటువంటి వారిపై కూటమి పెద్దలు విడిచి పెట్ట వద్దని, తగిన శిక్ష పడితేనే తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు దోషులేనని సామాన్య ప్రజల్లో కూడా నమ్మకం కలుగుతుందని ఎన్డీఏ కూటమి కార్యకర్తలు బలంగా భావిస్తున్నారు. ఈ కేసును తప్పించుకునేందుకు తులసి బాబు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయో లేక బెడిసి కొడతాయా కాలమే సమాధానం చెప్పాలి.

## మరోసారి కస్టడీకి విజయ్ పాల్



గుంటూరు జిల్లా జైలులో ఉన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు గుంటూరు జీజీహెచ్ వైద్య పరీక్షల అనంతరం విజయ్ పాల్‌నీ పోలీసులు ప్రకాశం జిల్లా ఒంగోలుకు తరలిస్తున్నారు. అక్కడ ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ చేయనున్నారు. 24 గంటల పాటు విజయ్ పాల్ నీ పోలీసులు ప్రశ్నించనున్నారు. గత నెలలో మూడు రోజుల పాటు కస్టడీకి తీసుకున్నప్పుడు ఆయన సహకరించలేదని, మరికొందరు సాక్షుల నుంచి కీలక వాంగ్మూలాలు నమోదు చేసిన నేపథ్యంలో విజయ్ పాల్ మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం బుధవారం నుంచి గురువారం ఉదయం 11 గంటల వరకు పోలీస్ కస్టడీకి అనుమతించింది. బుధవారం ఒంగోలు పోలీసులు కస్టడికి తీసుకొని ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో విచారణ అధికారి, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ముందు రాత్రి 7 గంటల సమయంలో హాజరపరిచారు.

## నియంత్రణలో పోలీసుశాఖతో పాటు ప్రజల భాగస్వామ్యం ముఖ్యం

చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా పోలీసు శాఖతో పాటు కళాకారులు పాటల ద్వారా సమాజాన్ని చైతన్య పరచాలని పేర్కొన్నారు. పరస్పర సహకారంతో మాదకద్రవ్య రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మార్చవచ్చని పేర్కొన్నారు. గాయకుడు నూకతోటి శరత్ బాబు రూపొందించిన మత్తుపై యుద్ధం గీతాన్ని తమ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తామన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, ఫెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చే సైబర్ నేరాల ఫోను కాల్స్ ను నమ్మవద్దని, అటువంటి కాల్స్ కు ఎవ్వరూ స్పందించవద్దన్నారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు నంబర్లును నోట్ చేసుకొని, 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, దుగ్గినేని వెంకట్రావు, ఏపీయూడబ్ల్యూ జేఏఫ్ అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఏ జె సొల్యూషన్ ప్రియా, పేస్ ఎన్ఆర్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## ఆరేళ్లలోపు కల్గిన 605 మంది పిల్లలకు ఆధార్ కార్డు మంజూరు

మండలంలోనూ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ చిరంజీవి, ఐసిడిఎస్ పి డి బి హేనా సుజన్, సిడిపిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా అంతా జై బాపూజీ! జై భీమ్! జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రారంభం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)**

పార్లమెంటులో అంబేద్కర్‌ని అవమానించినందుకుగాను కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, ప్రధానమంత్రి మోడీ క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశ మనుగడకు కారణమైన రాజ్యాంగం రాసినటువంటి, ఈ దేశం అందరి చేత యుగపురుషుడిగా కీర్తింపబడుతున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద, ఆయన రాసిన రాజ్యాంగం మీద బురద చల్లటం బిజెపికి అలవాటుగా మారిందని, పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని అవమానించినందుకు గాను రేపటినుండి జిల్లా అంతట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూజీ! జై భీమ్! జై సంవిధాన్ !పేరుతో పలు కార్యక్రమాలకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు ఇచ్చిన మేర రేపు ఉదయం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దళిత సర్పంచులను, మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్లను కలిసి అమిత్ షా రాజీనామా కొరకు పంచాయతీ స్థాయిలో, మున్సిపల్ స్థాయిలో, కార్పొరేషన్ స్థాయిలో తీర్మానం చేయవలసిందిగా వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుంది. అలాగే అంబేద్కర్ విగ్రహం పాదాల చెంత అమిత్ షా క్షమాపణ పత్రం ఉంచి నిరసన తెలుపడం జరుగుతుంది. అదేవిధంగా ఈనెల 12వ తేదీన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రధాన కూడళ్లలో రాజ్యాంగ పీఠిక ఒక పేజీని ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ నెల 22వ తేదీన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్ల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేయబడుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 23వ తేదీన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలోని కళాశాలలు, పాఠశాలల వద్ద రాజ్యాంగ పీఠిక ఒక పేజీని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ ల పార్టీ సమన్వయకర్తలు బాధ్యత తీసుకుని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బిఆర్ గౌస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియోన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుధీర్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.






## కళ్యాణ మండపానికి రూ.1 లక్ష విరాళం

**(షణ్ముఖ వెలుగు, బేస్తవారపేట, జనవరి 8)**

శ్రీ త్రికూట వెంకటేశ్వర స్వామి దేవస్థానం సాయి కొండ ధరగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపానికి ఏసీ నిర్మాణం చేసేందుకు ఒక లక్ష రూపాయలు అంబవరపు పుల్లారెడ్డి రిటైర్డ్ ఎడ్మాస్టర్ కుమారుడు అంబవరపు నేతాజీరెడ్డి, రిటైర్డ్ టీచర్ బేస్తవారిపేట వారు కమిటీ వారికి లక్ష రూపాయల చెక్కు అందించారు. వారికి దేవాలయ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.



## అత్యున్నత వ్రతం తిరుప్పావై వ్రతం

### ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)** భగవత్ సాక్షాత్కారం కోసం చేసే వ్రతాలలో జ్ఞానదశను దాటించి ప్రేమదశకు చేర్చే అత్యున్నత వ్రతం తిరుప్పావై వ్రతమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట







శ్రీనివాసులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గాంధీరోడ్డులోని గీతామందిరంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనం 24వ రోజుకు చేరుకుంది. ఈ పాశురం పోత్తి పాశురంగా, మంగళశాసన పాశురంగా ఆధ్యాత్మిక ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిందని అన్నారు. ఈ సందర్భంగా భక్తబృందం గోదాదేవిగా, శ్రీకృష్ణుడు వేషధారణలతో గీతా మందిరాన్ని బృందావనంలా మరిపించారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని సుందరంగా అలంకరించి స్వామి వారికి సామూహికంగా హారతులుపట్టారు. ఈ కార్యక్రమంలో గీతామందిరం భక్త బృందం కృష్ణ, సురేఖ, దోగిపర్తి సుబ్రమణ్యం, రాజేశ్వరి, మువ్వల సుబ్బారావు, విజయలక్ష్మి, గుర్రం రాజేష్, చీమకుర్తి శివ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలి

### శర్మ కళాశాల విద్యార్థుల ర్యాలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)**

మనిషిని శారీరకంగా మానసికంగా ఆరోగ్యపరంగా ఆర్థికంగా కుంగదీయడంతో పాటు నేర ప్రవృత్తిని రేకెత్తించి సామాజిక అశాంతికి కారణమవుతున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు..యువత మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస రావు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు శర్మ కళాశాల విద్యార్థులు బుధవారం చేపట్టిన ర్యాలీని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అనంతరం శర్మ కళాశాల విద్యార్థులు సీతారామ పురంతో పాటు పలు ప్రాంతాలలో ప్లె కార్డులతో ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు చేపట్టిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. ఇంగ్లీషు లెక్చరర్ గాయత్రి..మోహన్.. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శాస్త్రి తదితరులు పర్యవేక్షించారు.మాదక ద్రవ్యాల ఉత్పత్తి వినియోగం పంపిణీ వంటి వాటి వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు. వ్యాస రచన పోటీ విజేతలకు త్వరలో బహుమతులను అంద చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస రావు ప్రకటించారు. తాము మత్తు పదార్థాల వాడకానికి దూరంగా ఉంటామని.. ఆదర్శ సమాజ సాధనకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

# చాగల్లు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 8)

మండల పరిధిలోని చాగల్లులో బుధవారం బి. తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. చాగల్లులో సుమారుగా 300 ఎకరాల్లో వరి సాగు చేయబడుతుంది. వరిలో కేఎన్ఎమ్ 16 38 రకం 45 రోజులకే వెన్ను తీట గమనించడం జరిగినది. దీన్ని నివారణకు ఒక బస్తా యూరియా, అరబస్త ఫొటోస్ 400 గ్రాముల జిలేటేడ్ జింక్ ఎకరాకి వేయవలసినదిగా రైతులకు సలహా ఇచ్చారు. రైతుల పంట ఇన్సూరెన్స్ చేసుకునేందుకు గవర్నమెంట్ ఈనెల 15 వరకు కూడా తేదీని పెంచడం జరిగింది. వరి వేసిన ప్రతి రైతు కూడా పంట ఇన్సూరెన్స్ చేసుకోవాలని రైతులను కోరుకుంటున్నాం. ఒక ఎకరానికి 168 చెల్లించవచ్చు 42 వేల రూపాయలకి క్రాప్ ఇన్సూరెన్స్ చేయబడుతుంది. క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి గ్రామ వ్యవసాయ లేక ఉద్యానవన సహాయకుల్ని సంప్రదించగా వారికి ఈ పంట చేసి క్రాప్ సోన్ సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది. అది తీసుకొని మీసేవ కేంద్రానికి వెళ్లినచో పంట ఇన్సూరెన్స్ చేసుకొనవచ్చు. ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ శేషగిరిరావు, రైతులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే మా బలం

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్ల నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 8)

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి విజయానికి పామూరు మండలంలోని ప్రతి నాయకుడికి కార్యకర్తకు మేము అండగా ఉంటామని పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఎంపీటీసీ బొల్ల నరసింహారావు అన్నారు ప్రతి టిడిపి కార్యకర్తకు నాయకులకు పార్టీ గుర్తింపు ఉందని ఏ కార్యకర్తకు ఇటువంటి కష్టం వచ్చినా మేము వారి వెంట ఉంటామని ఒక ప్రకటనలో వాళ్ళు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ సమావేశంలో పాల్గొన్న విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల సమావేశం అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీ సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజా ప్రతినిధులతో జరిగిన సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, నాయకులు పాశం శ్రీనివాస్, ఏసునాయుడు, వైవీ రెడ్డి, శ్రీధర్ బాబు, కల్లూరు లక్ష్మిరెడ్డి, శ్రీఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలసిన వైకాపా సీనియర్ నాయకులు, న్యాయవాది అబ్బిరాజు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని వెంకటగిరి వైకాపా ఇంచార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి నేతృత్వంలో బుధవారం తాడేపల్లిలో సైదాపురం మండల సీనియర్ నాయకులు,ప్రముఖ న్యాయవాది నందిమండలం అబ్బిరాజు కలుసుకున్నారు. బుధవారం తాడేపల్లిలో జగన్ ఉమ్మడి నెల్లూరు జిల్లా ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నేదురుమల్లితో కలసి అబ్బిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్‌తో మాట్లాడిన అబ్బిరాజు చాగణం రాజుపాలెం పంచాయతీ ఇంచార్జ్, ఉపసర్పంచ్‌గా ప్రజల్లో జగన్ పట్ల ఉన్న అభిమానం, అభిప్రాయాలను వివరించారు. అబ్బిరాజు తో ముచ్చటించిన జగన్ మోహన్ రెడ్డి ప్రజలు తమ నాయకత్వాన్ని తిరిగి తప్పక ఆదరిస్తారని, పార్టీ మళ్ళీ అధికారంలోకి రావడం తథ్యమని, మునుపటి ఉత్సాహం కోల్పోకుండా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

## పప్పుల వీధి, నేతాజీ పార్క్ ను అభివృద్ధి పరిచేందుకు చర్చిస్తాం

జనసేన నాయకులు గునుకుల కిషోర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

నెల్లూరు నగరంలో పార్కులను అభివృద్ధి పరిచింది మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ అని జనసేన నాయకులు గునుకుల కిషోర్ అన్నారు. మున్సిపల్ కమిషనర్‌కి మంచి విజన్ ఉంది. వైసిపి ఆనాలోచితమైన చర్యల వల్ల ఖజానా మొత్తం ఖాళీ అయింది, అతి త్వరలోనే వారివురి దృష్టికి తీసుకువచ్చిఈ పార్కును అభివృద్ధి పడేందుకు జనసేన పార్టీ మద్దతుగా నిలుస్తుంది. నెల్లూరు సిటీ పప్పుల వీధి నేతాజీ పార్కు సౌకర్యాలను మెరుగుపరచండి అంటూ జనసేన మద్దతుదారు పొట్లూరు శ్రీనివాసులు అభ్యర్థన మేరకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,సిటీ నిర్వాకులు కిషోర్ గునుకుల పప్పుల వీధి నేతాజీ పార్కును సందర్శించారు. జనసేన పార్టీ కిషోర్ మాట్లాడుతూ ఆట స్థలం డౌన్లో ఉండడం,డ్రైనేజీ నీటికి బయటికి వెళ్ళే వసతి లేకపోవడంతో చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రంగా మారాయి.. పార్కు లో లైట్స్ వెలగకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలను, ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారు. సిబ్బంది అసల లేకపోవటం వలన చెత్త క్లీన్ చేయక అపరిశుభ్రంగా ఉన్నాయి... స్టౌన్ హౌస్ పేట మొత్తానికి ఉన్న ఒకే ఒక్క పార్కు పప్పుల వీధి, నేతాజీ పార్క్ స్థానికులే చొరవ తీసుకొని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. పార్కును అభివృద్ధి పరిస్తే స్థానికులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తారని స్థానికులు అభ్యర్థన స్వీకరించి, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణని కలిసి సిబ్బందిని పరిసరాల, అభివృద్ధి పరుస్తామని తెలిపారు.





## రెవెన్యూ సదస్సులో 23 అర్జీలు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 8)

మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం వచ్చిన అర్జీలు 23 వచ్చాయి. ఆన్లైన్‌కు-6, జాయింట్ ఎల్‌పీఎం విభజన కొరకు - 2, వేరే వారు ఆన్లైన్ చేసుకొనుట తొలగించుట గురించి 2, నివేశ స్థలం కొరకు 1, 22 ఎల్‌పీఎం నుంచి తొలగించుటకు 3, హద్దులు చూపుటకు 3, వ్యవసాయ భూమి కొరకు 1, ఇతర గ్రామాల వారి అర్జీలు 5, వెరసి 23 అర్జీలు వచ్చాయి. గ్రామ సభకు తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి చిన్నయ్య, గ్రామ సర్వే అధికారి శ్రీనివాసరెడ్డి, దేవాదాయశాఖ ఈవో శంకర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ కత్తి రాజారావు, మురహరి నరసయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోటి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు

శంకుస్థాపన చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్, బివి నగర్‌లో 1 కోటి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మునిసిపల్ కమీషనర్ సూర్యతేజ, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. జనవరి నెలాఖరుకల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రధాన రహదారులను గుంతలు లేని రోడ్లుగా ఉండాలని పనిచేస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం పూర్తి సహాయసహకారాలు అందిస్తున్న కమీషనర్ సూర్యతేజకి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలపక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న చోట రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలసి మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని మునిసిపల్ కమీషనర్ సూర్యతేజ, తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కంటే సాయి బాబా, స్థానిక కార్పొరేటర్ మూలే విజయ భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు యోగానందం, కోటిరెడ్డి, యానాదిరెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్, నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో నిఘా




జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)

ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాలకు టంగుటూరు మండలం ఆలకూరపాడు గ్రామానికి చెందిన అనుమెలు రవిచంద్ర (ఎన్ఆర్ఐ) బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కి అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఒక డ్రోన్ డీజేఐ ఏఐఆర్ఎస్ కెమెరాను అందజేశారు. ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన స్వదేశానికి సేవ చేసే ఉద్దేశంతో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ డ్రోన్ కెమెరాల ద్వారా నేరాలను సేదించడం, శాంతి భద్రతల పరిరక్షణలో, వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, పోలీస్ కానిస్టేబుల్ లకు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ ఇవ్వటం కూడా జరిగిందని, లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలెన్స్, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సేవించడం, విక్రయించడం మొదలుగా అంశాలపై డ్రోన్ కెమెరాల ద్వారా సర్వేలను నిర్వహించి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, దొంగతనాలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించేందుకే ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

## - ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సంఘాల సమైక్య - ప్రకాశం జిల్లా కన్వీనర్ చీకటి శ్రీనివాసరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)**

ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సంఘాల సమైక్య ప్రకాశం జిల్లా కన్వీనర్ చీకటి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణలో ఆన్లైన్ ద్వారా పాల్గొని ప్రజల అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను పెంచకుండా యధాతథంగా ఉంచుతున్నట్లుగా రిపోర్టులో చూపారు. కాని 2014-2019 వరకు, 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఎఫ్‌పీపీసీఏ చార్జీలు అలాగే కొనసాగుతున్నాయన్నారు. 2024-2025 కు సంబంధించిన ఎఫ్‌పీపీసీఏ చార్జీలు కూడా ఉన్నాయని , ఎఫ్‌పీపీసీఏ చార్జీలు అనేవి వాయిదా వేసిన విద్యుత్ చార్జీల పెంపుదల అన్నది స్పష్టంగా తెలుస్తున్నది. ఎఫ్‌పీపీసీఏ చార్జీలకు ముందస్తుగా ప్రతినెల వసూలు చేస్తున్నారు. 0.40లు 2025-2026లో రద్దు చేస్తున్నట్లుగా చెప్పలేదని అన్నారు. అంటే 2025-2026 కు సంబంధించి ఆ తర్వాత సంవత్సరంలో ఎఫ్‌పీపీసీఏ చార్జీల వసూళ్ళు ఉంటాయన్నది స్పష్టమైందన్నారు. 2025-2026 సంవత్సరానికి రెవెన్యూ గ్యాప్ రు.5538.26 కోట్లుగా చూపించారు ఈ మొత్తాన్ని ఎఫ్‌పీపీసీఏ చార్జీల రూపంలో వసూలు చేస్తారు. ఈ గ్యాపు రాష్ట్రప్రభుత్వమే భరించాలని డిమాండు చేస్తున్నాము. టైమ్ ఆప్ డే టారీఫ్ విధానాన్ని మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. రోజుకుగల 24 గంటలలో లో 8 గంటలను ఎక్కువ డిమాండు ఉన్న కాలంగా మరో 11 గంటలకు తక్కువ డిమాండ్ గల కాలం మరో ఐదు గంటలకు సాధారణ డిమాండ్ గల కాలంగా వర్గీకరించారు. ఈ వర్గీకరణ వినియోగదారులనుండి డిమాండ్ కాలాన్నిబట్టి చార్జీలు వసూలు చేయటానికి డిస్కంలు ప్రతిపాదిస్తున్నాయని ఈ ప్రతిపాదనను మేము తిరస్కరిస్తున్నామన్నారు. డిస్కమ్‌లు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రతిపాదించాయి. ఈ




ప్రతిపాదనలను మేము వ్యతిరేకిస్తున్నాము . టైమ్ ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని అమలు చేయటం, చార్జీల వసూళ్ళలో పారదర్శకత లేకపోవటం, ప్రీ పెయిడ్ విధానాన్ని కలిగి ఉండటం తదితర కారణాల రీత్యా స్మార్ట్ మీటర్లను మేము వ్యతిరేకిస్తున్నాము. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించేటందుకే ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అని వినియోగదారులకు, విద్యుత్ వ్యవస్థకు కంటకంగా మారే ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అనుమతించ వద్దని కోరుతున్నాము. గోదావరి గ్యాస్ పవర్ ప్లాంటు కు ఆగస్టు 2022 నుండి కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌పీపీసీఏ కింద సరఫరా చేసే గ్యాస్ ను నిలిపివేసింది. అప్పటినుండి ఆప్లాంట్ నడవటంలేదు. ఆ ప్లాంటు నడపటానికి మార్కెట్ ధరకు గ్యాస్ కొనటాని అనుమతించమని డిస్కంలు ప్రతిపాదించాయి. మార్కెట్ ధరకు గ్యాస్ కొని నడిపితే ఏటా సుమారు రు.65 కోట్లు వినియోగదారుల మీద భారం పడుతుంది. అందువలన ఈ ప్లాంటు నడపటానికి గ్యాస్ మార్కెట్ ధరకు కొనటానికి అనుమతించవద్దని గౌరవ విద్యుత్ నియంత్రణ మండలిని కోరుతున్నాము. ఈ ప్లాంటుకు సరిపడా గ్యాసును ఏపీఎం పద్ధతిలో సరఫరా చేసేవిధంగా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతున్నాము. ఆర్ఈ జనరేషన్ను మస్టరన్ కేటగిరీ క్రింద ఉంచటం వలన థర్మల్ మరియు జలవిద్యుత్ ప్లాంట్ల పూర్తి కెపాసిటీని వాడుకోలేకపోతున్నారు. ఇది వినియోగదారులకు నష్టంగా మారుతున్నది. అందువలన ఆర్ఈ జనరేషన్ను మస్టు రన్ కేటగిరీ నుండి తప్పించేవిధంగా ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరారు. గత ప్రభుత్వంలోని పెద్దలకు 1750 కోట్ల రూపాయలు ముడుపులు ఇచ్చి అధిక రేట్లకు 25 సంవత్సరాలు సోలార్ విద్యుత్ సరఫరా చేసే ఒప్పందాలు అక్రమమని అవినీతిమయమని అమెరికా కోర్టులో సాక్షాదారాలతో కేసులు నమోదయ్యాయి. అదాని ఇతర కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి వ్యవసాయ పంపు సెట్లకు, నివాస గృహాలకు ,చిన్న మధ్య తరగతి వ్యాపార సంస్థలకు, చిన్న పరిశ్రమలకు, వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లు బిగించడానికి పూనుకోవడం ప్రజా వ్యతిరేకమైన చర్య అన్నారు. పారదర్శకత లేకుండా గోప్యంగా బహిరంగ విచారణ లేకుండా స్మార్ట్ మీటర్లకు అనుమతులు ఇవ్వడం వినియోగదారుల ఆమోదం లేకుండా ఏకపక్షంగా స్మార్ట్ మీటర్లు బిగించడం అన్యాయమన్నారు. అవినీతితో ఒప్పందాలు చేసుకోవటం, అధికధరకు ఒప్పందం చేసుకోవటం, దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకోవటం, ఒప్పందాన్ని ఉల్లంఘించి సెకీ నేటికీ విద్యుత్ సరఫరా చేయకపోవటం ఈ 4 కారణాల రీత్యా 7000 మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం సెకీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాతపూర్వకంగా జిల్లా అధికారికి మెమొరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, కొర్నెపాటి శ్రీనివాసరావు, కె విశ్వసిన్, రిటైర్డ్ ఆర్డీవో వి శ్రీధర్‌రావు, ఇరిగేషన్ రిటైర్డ్ ఎస్ఈ బండి సత్యనారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బయో టెక్నాలజీ ప్రోగ్రాం కింద ప్రాజెక్టుల నిర్వహణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)**

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ స్టడీ టూర్ పర్యటనలో భాగంగా బుధవారం ముంబైలోని ఎస్టీ రెజిస్ హొటల్లో 1. ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్, సీజీఎస్టీ సెంట్రల్ ఎక్సైజ్ చీఫ్ కమీషనర్, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్, గూడ్స్ అండ్ సర్వీసెస్ నెట్వర్క్ యొక్క ప్రతినిధులతో జీఎస్టీ కింద వాపసు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్” గురించి, 2. సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, బయో టెక్నాలజీ డిపార్ట్మెంట్ ప్రతినిధులతో “మెడికల్ బయో టెక్నాలజీ ప్రోగ్రాం క్రింద ప్రాజెక్టుల నిర్వహణ, పలు అంశాలపై కమిటీ చైర్మన్ కేసీ వేణు గోపాల్, కమిటీ సభ్యులు ,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి పంటను ఈ పంటలో నమోదు చేపించుకోవాలి

## ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 8)**

మండలంలోని గజ్జలకొండ, నాయుడుపల్లి గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం బుధువారం ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రైతులతో కలిసి కంది, బొబ్బర్ల పంటలను పరిశీలించడం జరిగింది. కందిలో కాయ ఈగ గమనించారు. దాని ఉధృతి ఎక్కువ అయితే కాయలో పుచ్చు విత్తనాలు వస్తాయని, దాని నివారణకు అసిఫేట్ ఏ300 గ్రామ్స్ లేదా ప్రొపినోపాస్ 300 యంయల్ ఒక ఎకరానికి పిచికారీ చేయాలని తెలిపారు. బొబ్బర్ల పంటను పరిశీలించి ఆ పంటలో రైతులకు మెలకువలు తెలిపారు. తదుపరి గజ్జలకొండ, నాయుడుపల్లి గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి, రబీ 2024-25 సీజన్ యందు సాగు చేసిన ప్రతీ పంటను రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఈ- పంట నమోదు చేపించుకోవాలని తెలిపారు. పంట నమోదు చేపించిన పంటల వివరాలను సరిచూసుకొని ఈ కెవైసి కూడా చేపించుకోవలని రైతులకు తెలిపారు. అదే విధంగా ఏదైనా విపత్తులు సంభవించిన, దిగుబడి తగ్గిన బీమా వర్తించాలంటే పియంఎఫ్ బీవై పథకంలో నోటిఫై అయిన పంటల వివరాలు కచ్చితంగా ఈ పంట నందు నమోదు అయితేనే భీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ, నాయుడుపల్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది నవీన్ కుమార్, పావనేశ్వరి, ఆ గ్రామాల యొక్క రైతులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ని కలిసిన చేజర్ల సోషల్ మీడియా కన్వీనర్ నాగేంద్రరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జనవరి 8)**

వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు, మండల వైసీపీ కన్వీనర్ తూమాటి విజయభాస్కర్ రెడ్డి మండల వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ బి నాగేంద్రరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ ప్రజల కోసమే ఆరాటపడుతుంటాడని పేర్కొన్నారు. రాబోయే 2029 లో తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ దిశగా కార్యకర్తలకు నాయకులకు భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రజలకు దగ్గరగా ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని నాయకులకు దిశా నిర్ధేశం చేశారని తెలిపారు.

# 10న ఒంగోలు కాలేక్టరెట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)**

ఒంగోలు నగరంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్యం పేద వారి సొంత ఇంటి కళ నెరవేర్చాలని, కోరుతూ ఈనెల 10వ తేదిన సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న మహాధర్నా లో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని ముఠా కార్మికులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంప్రజల సంక్షేమం పక్కన పెట్టికార్పొరేట్ కంపెనీలకు రాయితీ లు పేదలకు నెత్తిన భారాలు మోపి,రకరకాల పద్ధతులతో ప్రజలను ఇబ్బందులు పెట్టిన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో అమలు చేశారని వివరించారు.గత పాలకులు ప్రజల అభివృద్ధి నిమరచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.అందుకే రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెప్పారని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా అధికారం లోకి రాకముందు ఒక మాట వచ్చినాక ఒక మాట్లాడు తుంది. ప్రజలపై భారలు మోపే పనిలో భాగం గా కరెంట్ బిల్లులు పెంచింది. దళిత. గిరిజన కాలనీ లకు 300యూనిట్ ల వరకు ఫ్రీ కరెంట్ ఎత్తి వేసినది, పిల్లలు చదువు లకు ప్రవైట్ స్కూల్స్ లలో ఫీజులు కట్టలేక. అద్దె ఇండ్లకు బాడుగలు కట్టలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాజకీయ నాయకులు వారి వారి విధానాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. వేల మందికి సొంత ఇండ్లు లేక అనేక



ఇబ్బందులు పడుతున్నారని. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అధ్యర్యంలో అర్హులైన అందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని. ఈ పాటికే గత ప్రభుత్వం ఇచ్చిన 22వేల పట్టాలకి పొజీషన్ చూపాలని, 42డివిజన్ గుజ్జుల సరళదేవి నగర్, 2వ డివిజన్ కార్మిక నగర్ వాసులకు పట్టాలు ఇవ్వాలని.16వ డివిజన్ దత్తాత్రేయ కానీ ఎస్టీల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ వద్ద జనవరి 10తేదీ జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్, ఒంగోలు పట్టణ ముఠా కార్మిక సంఘం కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు, సుబ్బారావు, వెంకట్రావు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# పసుపు, నీలి రంగు అట్టలను పొలాల్లో అమర్చుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 8)**

మండలంలోని త్రిపురాంతకం 1 రైతు సేవ కేంద్రం నందు బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో “పొలం పిలుస్తుంది” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలోని రైతు సోదరులతో కలిసి, రైతు సేవా కేంద్రం వద్ద గ్రామ సభ నిర్వహించి, అనంతరం క్షేత్ర స్థాయిలో మిరప పంటను సందర్శించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారిణి కె.నీరజ మాట్లాడుతూ ప్రస్తుతం మిరప పంటలో నల్ల తామర పురుగు ఆశించడం గమనించడం జరిగింది. ఈ పురుగు ఆశించకుండా ముందస్తుగా పొలం గట్లపై ఉన్న కలుపును పూర్తిగా తీసేసి అంతర కృషి చేసుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులందరూ సామూహికంగా పసుపు,నీలి రంగు అట్టలను పొలాల్లో ఎకరాకు 30-40 వరకు అమర్చుకోవాలి తెలియజేశారు. నివారణకు వేపనూనె ఒక లీటరుకి ఐదు మిల్లీ లీటర్లు చొప్పున పిచికారి చేయగలరని తెలియజేశారు. అలాగే రసాయనక మందులు అయిన పెగాసిస్ లేక డెలిగేట్ లేక ట్రేసర్ మందులలో ఏదో ఒకటి పిచికారి చేయటం వల్ల తామర పురుగుల్ని నివారించుకోవచ్చని వివరించారు. అలాగే రబీ 2024-25 కి సంబంధించి వరి వేసే రైతులు ఉన్నట్లుఅయితేఈ నెల 15వ తేది లోపు పీఎంఎఫ్‌బీవై ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి డి ధనేశ్వర్ నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్ చంద్రబాబు, ఉద్యాన సహాయకులు షేక్ మాసూద్ బాషా, రైతులు పాల్గొన్నారు.



# జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 8)**

మండల కేంద్రమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జిఎల్ సుధారాణి అధ్యక్షతనలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతీయ సనాతన సంప్రదాయాలలో సంక్రాంతి పండుగ సంక్రాంతి పండుగ విశిష్టతను అందులోని శాస్త్రీయ దృకోణా న్ని గురించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి కె కీర్తి, వై వర్షిణి (బీకాం) ద్వితీయ బహుమతి డి శివకుమార్, డి అనుష (బిఎస్సి), తృతీయ బహుమతి పి పవిత్ర, ఎస్ రాణి. గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# భూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

## తాసిల్దార్ పుల్లారావు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 8)**

స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుల్లారావు మాట్లాడుతూ మీ గ్రామంలో భూమికి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తెచ్చినట్లయితే మేము వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. బుధవారం జరిగిన రెవిన్యూ సదస్సులో మొత్తం 19 అర్జీలు స్వీకరించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాదు, మండల నాయకులు మండవ మురళి, పల్లపోతు రమేష్ బాబు, పల్లపోతు వెంకట్రావు సంబంధించిన అధికారులు, గ్రామంలోని రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## 15న తెప్పల పోటీలు ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

ఈ నెల 15వ తేదీన సాయంత్రం 4 గంటలకు పొదలకూరు రోడ్డు లేక్ వ్యూ కాలనీ వద్ద తెప్పలు పోటీలు ప్రారంభమయ్యాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా ప్రజలందలూ కుటుంబాలతో విచ్చేసి 15వ తేదీన సాయంత్రం 4 గంటలకు పొదలకూరు రోడ్డు లేక్ వ్యూ కాలనీ వద్ద తెప్పలు పోటీలను వీక్షించండని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న మద్దా బర్నా బాస్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా ఎన్‌బికెఆర్ విద్యాసాంస్థల అధినేత నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త, ఎన్‌బికెఆర్ విద్యాసంస్థల అధినేత నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ విద్యా సంస్థలో బుధవారం జరుపుకున్నారు. ఈ వేడుకలు ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది

అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికి ఒక్కరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సాయిబాబా వారి కృప కరుణాకటాక్షాలతో వారి చల్లని దీవెనలతో, మరెన్నో జన్మదిన వేడుకలు, ఉన్నత పదవులను అధిరోహించాలని, మనసారా కోరుకుంటున్నామని చెప్పారు.

## భైరవకోన దేవస్థాన హుండీ లెక్కింపు





(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 8)

ప్రకాశం జిల్లాలోని సిఎస్‌పురం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన భైరవకోనలోని బైరవ దేవస్థానం ఆవరణంలో దేవాదాయ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. గత నెల 29 నుండి 8వ తేదీ వరకు వచ్చిన ఉండి ఆదాయాన్ని లెక్కించారు. రూ.6,54,390 వచ్చినట్లు ఆలయం కార్యనిర్వధికారి వంశీకృష్ణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, వెంకటసుబ్బయ్య, రణధీర్ వర్మ, అర్చక బృందం, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# విపిఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు. బుధవారం ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరులో విభిన్న ప్రతిభావంతులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు పంపిణీ చేసే కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరితో సమానంగా విభిన్న ప్రతిభావంతులు జీవితంలో ఎదిగేందుకు వారికి మొబిలిటీ అతి ముఖ్యమన్నారు. అప్పుడే వారు ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల అందజేయటం సంతోషకరమన్నారు. ఈ ఎలక్ట్రిక్ సైకిళ్ల ద్వారా 20 నుండి 25 కిమీ వరకు వెళ్లగలిగే సౌలభ్యం ఉన్నందున, వారి జీవనోపాధికి ఊతమిస్తాయన్నారు. విపిఆర్ ఫౌండేషన్ సమాజ అవసరాలకనుగుణంగా విస్తృతమైన సేవలు అందిస్తున్నారని, వారికి జిల్లా యంత్రాంగం సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ సి ఆర్ సి ద్వారా విభిన్న ప్రతిభావంతులకు మండల స్థాయిలో సేవలందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన, మానవాభివృద్ధిలో విభిన్న కోణాలుంటాయని, వాటినన్నంటిని స్పృశిస్తూ సేవలందిస్తున్న వి పి ఆర్ ఫౌండేషన్ గొప్పదని కొనియాడారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి



ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా సేవే పరమార్ధంగా 10 సంవత్సరాల క్రితం విపిఆర్ ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందన్నారు. అప్పటినుండి సమాజంలోని పేద వర్గాలకు వివిధ స్థాయిల్లో విద్య, మంచినీటి వసతి తదితర సేవలందిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 150 కి పైగా ఆర్ ఓ ప్లాంట్లను నిర్మించామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం లో పర్యటించినప్పుడు ఉదయగిరి నియోజకవర్గంలో ఎక్కువ మంది విభిన్న ప్రతిభావంతులను గుర్తించామని, అందుకే మొదటగా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంను ఇక్కడి నుంచే ప్రారంభించామన్నారు. మొత్తం 140 మంది లబ్ధిదారులకు ట్రై సైకిళ్లు అందిస్తున్నామన్నారు. ఇదేవిధంగా జిల్లాలోని మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు త్వరలోనే అందిస్తామన్నారు. కేవలం ట్రై సైకిళ్లు అందజేయడమే కాకుండా వాటికి అవసరమైన మరమ్మత్తులు చేసేందుకు సైతం ప్రత్యేక వ్యవస్థను నియమిస్తున్నామన్నారు. ఇటువంటి సేవలే జీవితంలో గుర్తుండి పోతాయని, సేవా రాజకీయాలంటేనే తనకు మక్కువన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ ప్రత్యక్ష రాజకీయా ల్లోకి వచ్చిన వెంటనే ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందిస్తామన్నారు. అడిగిన వెంటనే 35 ఆర్ ఓ ప్లాంట్లను మంజూరు చేసిన విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాల పేద ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేల కోట్ల ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ సహాయం చేసే గుణం కొందరికే ఉంటుందని, అటువంటి మంచి మనసు గల వ్యక్తి పార్లమెంట్ సభ్యులుగా ఉండటం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. మంచి నాయకులను ఎన్నుకుంటేనే మంచి పాలన అందిస్తారని, అందుకు అసలైన తార్కాణం యంపియని అన్నారు. 140 మంది లబ్ధిదారులకు 140 ట్రై సైకిళ్ళు తో పాటు అప్పటికప్పుడు ఎవరైనా వస్తే వెంటనే అందజేయుటకు అదనంగా మరో 10 శాతం తెప్పించిన గొప్ప మనసు వేమిరెడ్డి వారిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్, స్థానిక నాయకులు రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వేతో భూరికార్డులు అస్తవ్యస్తం



### ఏ ఊరికి వెళ్లినా భూసమస్యలపైనే ఫిర్యాదులు
### కాకాణి హయాంలో ఇరిగేషన్ పనుల పేరుతో ఐదు ప్యాకేజీల్లో రూ.30 కోట్లు స్వాహా చేశారు
### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)

రీసర్వేతో భూరికార్డులు అస్తవ్యస్తమయ్యాయి. ఏ ఊరికి వెళ్లినా భూసమస్యలపైనే ఫిర్యాదులు. మాజీ మంత్రి కాకాణి హయాంలో ఇరిగేషన్ పనుల పేరుతో ఐదు ప్యాకేజీల్లో రూ.30 కోట్లు స్వాహా చేశారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. పొదలకూరులో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ ఏ ఊరికి వెళ్లినా భూసమస్యలపైనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. కాకాణి హయాంలో ఇరిగేషన్ పనుల పేరుతో ఐదు ప్యాకేజీల్లో రూ.30 కోట్లు స్వాహా చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.10.75 కోట్లతో 130కి పైగా పనులు చేయించామన్నారు. ఐదేళ్ల తర్వాత రైతుల భాగస్వామ్యంతో కాలువలు బాగుపడటంతో జీర్ణించుకోలేక కుట్రలు, కుతంత్రాల్లో కాకాణి ఉన్నారన్నారు. అన్నదాతలకు మేలు జరిగితే ఓర్వలేకపోతున్న కాకాణి అని నొక్కి చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరుతో తాతముత్తాల నాటి ప్రజల ఆస్తుల రికార్డులను అస్తవ్యస్తం చేసేశారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్ని సదస్సులు పెట్టినా సమస్యలు వస్తూనే ఉన్నాయన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో తహసీల్దార్లుగా స్వాతి, వీరవసంతరావులు అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఆ ఇద్దరు అధికారుల అవినీతి, అక్రమాల కారణంగా అనేక మంది రైతులు బలయ్యారన్నారు. సూరాయపాళెంలో 36 ఎకరాల మేత పొరంబొకు భూములను పెద్దరెడ్లకు అప్పగించారన్నారు. మరుపూరులో ఆదాయపు పన్ను చెల్లించే వారి పేర్లతో ప్రభుత్వ భూములకు దొంగ పట్టాలు సృష్టించారన్నారు. ఇరిగేషన్ శాఖ పరిధిలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకుని కాలువను సర్వనాశనం చేశారన్నారు. ఒక్క 2023 డిసెంబరులో కాలువల్లో నిండా నీళ్లు పారుతున్న సమయంలో ప్యాకేజీల పేరుతో రూ.30 కోట్లు భోంచేశారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి పనిని పారదర్శకంగా చేపట్టాం. రూ.10.75 కోట్లతో 130కి పైగా పనులను రైతుల భాగస్వామ్యంతో చేసి కాలువలకు కొత్త రూపు తెచ్చామన్నారు. అన్నదాతలకు మేలు జరిగితే ఓర్చుకోలేక కుట్రలకు పాల్పడుతున్న పెద్దమనిషిని సర్వేపల్లి నియోజకవర్గంలోనే చూస్తున్నామన్నారు. జాలి, దయ, మానవత్వం లేని కాకాణి గోవర్ధన్‌రెడ్డి వంట్లో ఉండేది ఏమి రక్తమో అని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు.



# పట్టాలు ఇచ్చారు.... స్థలం చూయించడం మరిచారు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 8)



మండలంలో పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు పొజిషన్ చూపించాలని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగిన రెవిన్యూ సదస్సులో తహసీల్దార్ దిలీప్ కుమార్‌కు స్థానిక పేదలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2018 డిసెంబర్లో మండల కేంద్రంలోని పేదలకు 47 మందికి ప్రతి వ్యక్తికి రెండున్నర సెంట్లు చొప్పున మండల కేంద్రం సర్వేనెంబర్ 57/ఏ2 పేదలకు ఇళ్ల స్థలాలు సంఘం పోరాడి సాధించింది అని తెలిపారు. అయితే పట్టాలు చేతిలో పెట్టి నేటికీ పొజిషన్ చూయించలేదని వెంటనే పేదలకు ఇచ్చిన స్థలాలకు పొజిషన్ చేయించాలని వీరు డిమాండ్ చేశారు. 1985లో నాటి ప్రభుత్వం రైతుల దగ్గర కనిగిరి రిజిస్టర్ కార్యాలయం బుక్కు నెంబర్ ఒకటి నందు రిజిస్టర్ చేయించుకుని ప్రజా అవసరాల నిమిత్తం పేదల ఇళ్ల స్థలాల కొరకు ఆ స్థలం ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ స్థలములు కొంత భాగం పోలీస్ స్టేషన్ నిర్మించగా మిగిలినటువంటి ఖాళీగా ఉన్నటువంటి స్థలంలో పేదలకు పట్టాలు ఇచ్చిన విషయం గుర్తు చేశారు. ఇచ్చిన పట్టాలకు కాలనీలు శాంక్షన్ చేస్తామని గత ప్రభుత్వం ఒరిజినల్ పట్టాలు పేదల దగ్గర నుండి తీసుకొని పేదల చేతికి జెరాక్స్లు ఇచ్చారని కాలనీలు చూపించకపోగా మేము సొంతంగా నిర్మించుకుంటాము మాకు ఇచ్చిన స్థలాలు ఎక్కడో చూయించండి అని అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు పేదల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని తక్షణమే ఇంటి స్థలాలకు పొజిషన్ చూపించడంతోపాటు పేదలకు పక్కా గృహాలు కూడా మంజూరు చేయాలని వీరు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో

# రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఐఆర్‌సీఎస్ నిబంధనల ప్రకారం పనిచేయాలి

## జిల్లా కలెక్టర్, మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఓ ఆనంద్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)**

రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఐఆర్‌సీఎస్ నిబంధనల ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్, మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఒ.ఆనంద్ సభ్యులకు సూచించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మేనేజింగ్ కమిటీ సభ్యులు తటస్థంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. అలా కాకుండా కొంత మంది రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు స్టేట్ కమిటీ నుంచి లేఖలు వచ్చాయన్నారు. నిబంధనలు ఉల్లంఘించ వద్దని కోరారు. రెడ్‌క్రాస్ సొసైటీలో ఉన్నంత వరకు ఏ రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని చెప్పారు. ఇప్పటికే కొంతమంది సభ్యులపై ఆధారాలతో ఫిర్యాదులు అందాయన్నారు. వారందరూ మేనేజింగ్ కమిటీ నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని సూచించారు. మిగిలిన సభ్యులు కూడా ఎలాంటి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్న వద్దన్నారు. పార్టీలో ఉంటే సొసైటీ కార్యకలాపాలు సక్రమంగా నడపలేరన్నారు. మిగిలిన సభ్యులు ఒకరిని చైర్మన్ గా ఎంపిక చేసి కోవచ్చాన్నారు. కోరం లేకపోతే రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లవలసి వస్తుందన్నారు. మా వద్ద ఆధారాల మేరకు ఫిర్యాదులున్న వారికి నోటీసులు జారీ చేస్తామని, వారు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొనకపోతే 24 గంటల్లోగా వివరణ ఇస్తే పరిశీలన చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులను కలవడంలో ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఎలాంటి కుల, మత, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా ప్రజలకు సేవాకార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో జె ఉదయభాస్కర్‌రావు, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన యువజన ఉత్సవ్ కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)**




నెల్లూరు నగరంలోని టౌన్ హాల్‌లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా యువజన ఉత్సవ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, భూకంపాల నుంచి సురక్షితంగా బయటపడడం, బయోగ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, ఆధార్ కార్డ్ డేటా ఆధారంగా ఫింగర్ ప్రింట్ ఉపయోగించి ఓటు వినియోగించే యంత్రం అందరిని ఆలోచింప చేసే విధంగా విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా స్కిల్ డెవలప్మెంట్, వ్యవసాయంలో సైన్స్ టెక్నాలజీ, ప్లాస్టిక్ ని అరికడుతూ జూట్ బ్యాగుల వినియోగం, సేంద్రియ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. సైన్స్ మేళా, మొబైల్ ఫోటోగ్రఫీ, యువ రచయితల పోటీలు, డ్రాయింగ్, సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నగర మేయర్ స్రవంతి, విక్రమ సింహపురి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ విజయభాస్కరరావు, పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, గొప్ప మేధావి స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు దేశ అభివృద్ధిలో భాగం కావాలని మేయర్ స్రవంతి ఆకాంక్షించారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జనవరి 8)**

వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసిన పీర్ల పార్థసారధి, జడ్పిటిసి చేజర ,ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా బూత్ కన్వీనర్ బాలిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వేలూరు తిరుపతి నాయుడు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ కలిసిన వైసీపీ శ్రేణులు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, జనవరి 8)**

ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి నేతలతో తాడేపల్లిలో జరిగిన భేటీలో వైయస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసారు. సూళ్లూరుపేట, దొరవారి సత్రం, తడ వైఎస్‌ఆర్సిపి నాయకులు సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కొలివి రఘురెడ్డి దొరవారిసత్రం మండలం శ్రీధనమల్లి, గ్రామ వైఎస్‌ఆర్సిపి నాయకులు కామిరెడ్డి బాబురెడ్డి, గండవరం సురేష్‌రెడ్డి, ముందుగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నియోజకవర్గంలోని పరిస్థితులను తెలిపారు.

# శ్రీ సాయి చైతన్య హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 8)**



మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో గల శ్రీ సాయి చైతన్య హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి, మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామి రెడ్డి పాల్గొన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన వేడుకల్లో చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు నృత్యాలు అతిధులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కందుల రామి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులోనూ అన్ని రంగాలలోనూ నైపుణ్యం సంపాదించాలని, చదివే చదవను అశ్రద్ధ చేయకుండా ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థిని విద్యార్థులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరస్పాండెంట్ చంద్రశేఖర్, స్కూల్ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒంగోలులో మ్యూజిక్, డాన్స్ కాలేజీ ఏర్పాటు పై కేంద్రాన్ని కోరిన ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)**

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం డిల్లీలో కేంద్ర సంస్కృతిక శాఖ సెక్రెటరీని కలసి ఒంగోలులో మ్యూజిక్ , డాన్స్, సంగీతం, నృత్యం కాలేజీని స్థాపించాల్సిందిగా కోరారు. ప్రకాశం జిల్లా ముఖ్య పట్టణమైన ఒంగోలు సాంస్కృతికతను , ఆధ్యాత్మికతను సూచిస్తుందని, సంస్కృత పదం "ఒంగోలు" నుండి ఒంగోలు ఉద్భవించినదని, ఇంత సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్నప్పట్టికీ, ఒంగోలులో సంగీతం – నృత్యం కాలేజీని స్థాపించాల్సిన ఆవస్యకత ఉందన్నారు. ఒంగోలు, దాని చుట్టూవున్న శింగరాయకొండ, అద్దంకి, వేటపాలెం, చీరాల కనిగిరి బాపట్ల చిలకలూరిపేట, వినుకొండ ప్రాంతాల ఆశావహులు, కళాకారులు, విద్యార్థులు, ప్రజల ఉపయోగార్ధం ఒంగోలులో సంగీతం, నృత్యం కాలేజీని స్థాపించవలసినదిగా లిఖిత పూర్వకంగా కోరారు. ఈ కాలేజీ స్థాపనకు అన్ని మౌలిక సదుపాయాలు, ప్రత్యేక శాఖ ఏర్పాటు, సిబ్బంది నియామకం, సెమినార్లు, వర్క్ షాపుల ఏర్పాటు, సోషల్ మీడియా సమావేశాల ఏర్పాటు తదితర అంశాలు ఉంటాయని, ఈ కాలేజి స్థాపన వలన శాస్త్రీయ సంగీతం, నృత్యం సంరక్షించడం, అధిక నాణ్యత పెంపుదల, అన్ని కోర్సులు ఏర్పాటు మరియు ప్రచారం చేయడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాముఖ్యతను ఇనుమడింపగలదన్నారు. ఈ కాలేజీని తప్పక స్థాపించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు సెక్రెటరీ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో సంప్రదించి ఈ కాలేజీ స్థాపనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చేజర్ల ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జీవీఎస్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 8)**

చేజర్ల సబ్ ఇన్స్‌పెక్టర్ జె తిరుమలరావుకు ఆత్మకూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, వైసీపీ సీనియర్ నాయకులు గోతం వెంకటసుబ్బయ్య యాదవ్ బుధవారం సాయంత్రం శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐని కలిసి నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన కంపెనీ (పరివర్ష ఇంజనీర్స్) డైరీ, స్వీట్లను ఎస్ఐకి అందజేశారు.

# ప్రయారిటీ పనుల పై అవగాహన సదస్సు




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 8)**

కనిగిరి మండలంలో డిగ్రీ కాలేజ్ నందు ఫీల్డ్ అసిస్టెంట్లకు మైనార్టీ పనులపై ఏపీఓ ఏపీవో మాచర్ల ప్రయారిటీ పనులపై కనిగిరి క్లస్టర్‌లోని 6 మండల ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు, అనంతరం ఫార్మా ఫండ్స్, కాటిల్ షెడ్ నిర్మాణం, కందకాల తీయుట, పంట కాలువ పూడిక తీత పనులు అమృత సరోవర పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా వైసీపీ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షునిగా వెన్న శివకృష్ణారెడ్డి నియామకం

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 8)**



వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పెద్దారవీడు మండలం ఎస్. కొత్తపల్లి గ్రామం నుంచి జిల్లా సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడిగా వెన్న శివకృష్ణారెడ్డిని నియమిస్తూ ఒక ప్రకటనలో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తెలిపారు.

# సర్వీస్ ప్రొవైడర్స్ రిజిస్ట్రేషన్ మేళా ఆన్‌లైన్ ద్వారా సకల గృహా సేవలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 8)**

మెప్మా, హోం ట్రయాంగిల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం ఫేస్ -1 , ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, గృహప్రకరణాలు, రిపేరింగ్ సేవలు, కొరకు "కొత్త యాప్ ఏర్పాటు" చేశారు. మీకు ఉన్న నైపుణ్యంతో మీ ఊరిలోనే సేవలు అందించి చక్కటి ఆదాయాన్ని పొందడానికి సదవకాశం కల్పించనున్నారు. యాప్ ద్వారా బుక్ చేసుకున్న అవకాశం నేటి నుంచి మున్సిపాలిటీలు దరఖాస్తుల స్వీకరించనున్నారు. ఇప్పటివరకు 153 వరకు రిజిస్ట్రేషన్ దాఖలయ్యాయన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకాల ప్రకారం 'ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త, వాక్ టు వర్క్' లో భాగంగా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్‌లోని మహిళా సంఘాలలోని సభ్యులు ,వారి కుటుంబ సభ్యులు ఎవరైనా సర్వీస్ ప్రొవైడర్స్‌గా వున్న వారిని గుర్తించడానికి సర్వీస్ ప్రొవైడర్స్ గుర్తింపు మేళాను తేది. 08.01.2025 నాడు ఉదయం 10.30 గంటలకు మెప్మా కార్యాలయము నందు నిర్వహించారు. ఆసక్తి వున్న వారు హాజరయ్యారు. అందులో 153 మంది ని సర్వీస్ ప్రొవైడర్స్‌గా రిజిస్టర్ చేశారు. సదరు కార్యక్రమానికి మునిసిపల్ కమీషనర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఒంగోలు కార్పొరేషన్ మెప్మా అధికారులు టీఈ(ఐబీ) టీఈ (ఎల్‌బీ) ఎన్ జయ కుమార్, టీఈ హెచ్‌ఎన్ ఎస్‌ఎస్ సంతోష్ కుమార్, ఒంగోలు సిటీ మిషన్ మేనేజర్ జి కల్పన, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు, పట్టణ సమాఖ్య అధ్యక్షులు, రిసోర్స్ పర్సన్లు హాజరయ్యారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com